# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 2 | జూన్ | 2024 | పేజీలు : 5




### చాపరాలపల్లిలో...

# కుటుంబం కుల (సంఘ) బహిష్కరణ

- ఆ కుటుంబంతో మాట్లాడితే రూ.500 జరిమానా అని హుకుం
- తోడబుట్టినోడ్ని సైతం కడసారి చూడనివ్వని కట్టుబాట్లు
- ఆధిపత్యం కోసం దళితవాడల్లో చిచ్చుపెడుతున్న అగ్రవర్ణాలు



2లో



# కలం పైన... కక్ష

2 లో

- ప్రజల పక్షాన ప్రశ్నిస్తే దాడుల..?
- జర్నలిస్టులకు స్వేచ్ఛ కరువు..
- విలేకరి పై దాడికి పాల్పడ్డ మీసేవ నిర్వాహకుడు
- పక్కప్లాన్ తోనే దాడి చేశారంటున్నా పాత్రికేయుడు
- పోలీస్ స్టేషన్లో బాధితుడి ఫిర్యాదు

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ అన్యాయాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టుల పై దాడులు పెరిగిపోతున్నాయి. నిత్యం ఏదోచోట పాత్రికేయులపై దాడి చేశారంటూ వార్తలు వింటూనే ఉన్నాం. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికితీస్తూ నిత్యం అనేక సంఘర్షణలతో నిజానిజాలను బయటపెట్టి, ఎంతోమంది బాధితులకు అండగా నిలుస్తున్న జర్నలిస్టులకు 'స్వేచ్ఛ' హరించుకుపోతుంది. అవినీతి అన్యాయాలను ప్రశ్నించడం జర్నలిస్టుల బాధ్యత. అటువంటి బాధ్యతలను సమర్ధవంతంగా చేస్తున్న జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుంది. దేశ అత్యున్నత న్యాయస్థానం జర్నలిస్టుల విధుల నిర్వహణలో ఆటంకాలు కలిగించిన, భౌతిక దాడులకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను హెచ్చరిస్తున్న వారు పెడచెవిన పెడుతున్నట్టే కనిపిస్తుంది.

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి



# నిప్పుల... కొలిమి..!



- ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు
- సెగలు కక్కుతున్న రహదారులు
- వడగాల్పులకు బెదురుతున్న జనం
- రాత్రి పూట వడగాల్పులు, ఉక్కపోత
- కరెంట్ కోతతో జనం నానా తంటాలు..?

2లో ▶

# కలంపైన కక్ష కడుతున్నారు...

**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, జూన్ 1, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో అటువంటి అమానవియ సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భద్రాచలంలో హెచ్ఎంటీవీ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల రాజేష్ శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో తెలంగాణ దినోత్సవం సందర్భంగా బైట్స్ తీసుకుంటుండగా ఉదయం 10:30 గంటల సమయంలో చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ అకారణంగా విధుల్లో ఉన్న అతనిని అడ్డగించి, నానా విధాలుగా దుర్భాషలాడాడు. అంతటితో ఆగకుండా రాజేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ఒక దశలో తనని చంపుతానని బెదిరించడంతో భయపడిన రాజేష్ పోలీసులను రక్షణ కోరేందుకు స్టేషన్ కు వెళుతుండగా దారి మధ్యలో బాలాజీ




హొటల్ దగ్గర అడ్డగించి మరల తీవ్రంగా కొట్టడంతో రాజేష్ కు తల పైన మొహం పైన, కంటి పైన తీవ్ర గాయాలయ్యాయి. తనను కావాలని చంపేందుకు ప్రయత్నించిన మీసేవ నిర్వాహకుడు రంజిత్ అతనికి సహకరించి ప్రోత్సహించిన మొగాపు ఆనంద్, ప్రసాద్, బందు కిరణ్ అనే వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రాజేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పాత్రికేయ వృత్తిలో ఉంటూ ప్రజా సమస్యలే నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తున్న, జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు పలువురు జర్నలిస్టులు ముక్తకంఠంతో పోలీసులను వేడుకుంటున్నారు. ఈ కేసులో పోలీసులు ఎలా వ్యవహరిస్తారో వేచి చూద్దాం.

# నిప్పుల కొలిమి...!

**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి:** జిల్లాలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. భానుడి భగభగలు, తీవ్రమైన వడ గాల్పులతో జిల్లాలో వాతావరణం నిప్పుల కొలిమిని తలపిస్తుంది. రహదారులు సెగలు పుట్టిస్తుండడంతో రోడ్లపై ప్రయాణించాలంటే జనం బెంబేలెత్తిపోతున్నారు. రాత్రిపూట సైతం వడగాల్పులు వీస్తుండటం ఆపై ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు అత్యధిక ఉష్ణోగ్రతలు ఉమ్మడి జిల్లాలో నమోదయ్యాయి.

గత మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఎండలు సెగలు పుట్టిస్తున్నాయి. ఉదయం 9 గంటల నుండి బానుడు ప్రతాపం చూపుతున్నాడు. వేడి గాల్పులు వీస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. శనివారం ఎండ తీవ్రత మరింత పెరగడంతో పాటు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయాయని తెలుస్తుంది. రహదారులపై వేడిగాల్పులు సెగలు జిమ్ముతూ వాహనదారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ద్విచక్ర వాహనాలపై ఎండ తీవ్రతకు రహదారులపైకి రావడానికి ప్రజలు భయపడిపోతున్నారు. దీంతో నిత్యం అత్యంత రద్దీగా ఉండే ప్రధాన కూడళ్ళు, రహదారులు వెలవెలబోతు న్నాయి. సాయంత్రం



ఏడు తర్వాత కూడా వేడిగాల్పుల ప్రభావం తగ్గడం లేదు. దీనికి తోడు ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారు. ఒకవైపు నిప్పుల కొలిమిని తలపించే ఎండ మరోవైపు సెగలు జిమ్ముకుంటూ వడగాల్పుల వల్ల నిలువు నీడ దొరికిన ప్రజలు సేద తీరెందుకు సిద్ధంగా ఉన్నారు. చల్లదనం కోసం తపించి పోతున్నారు. ఎండ తీవ్రత పెరగడంతో ఏసీల వినియోగం బాగా పెరిగిందని చెప్పొచ్చు. దీంతో కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా



సమస్యలు తలెత్తుతున్నాయి. మధ్యాహ్నం, రాత్రి సమయాలలో విద్యుత్ కోతలు విధిస్తుండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో మూడు రోజులపాటు వాతావరణం ఇదేవిధంగా కొనసాగుతుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో మరింతగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు లేకపోలేదు. వడదెబ్బకు గురై ఊపిరాడకుండా లేదా అకస్మాత్తుగా అస్వస్థకు గురైతే వెంటనే వైద్యుడిని సంపాదించాలని అధికారులు సూచిస్తున్నారు. మొబైల్ వాడకాన్ని తగ్గించాలని, ఎండ తీవ్రతకు మొబైల్ పేలిపోయే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంత వాసులు తేళ్లు పాముల నుండి జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. అవి చల్లని ప్రదేశాలను వెతుక్కుంటూ పార్కులు, ఇళ్లలోకి ప్రవేశించే అవకాశం ఉంటుందన్నారు. నీరు, ద్రవాలను పుష్కలంగా తీసుకోవాలని, గ్యాస్ సిలిండర్లను సూర్యరష్మికి గురి కాకుండా చూసుకోవాలని, విద్యుత్ మీటర్లను ఓవర్ లోడ్ చేయకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా విపరీతమైన వేడి సమయంలో మాత్రమే ఏసీలను ఉపయోగించాలని సూచిస్తున్నారు. ఏది ఏమైనా ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో మరికొన్ని రోజులు ప్రజలు జాగ్రత్తలు తీసుకోక తప్పదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు.

## వేసవిలో తగు జాగ్రత్తలు తప్పనిసరి..

**డా. రవి బాబు**
**డిసిహెచ్ ఎస్, భద్రాద్రి కొత్తగూడెం**



వేసవిలో ఎండ నుంచి ఉపశమనం పొందాలంటే తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. పిల్లలు, వృద్దులు, గర్భిణీలు బయటకు పోకపోవడమే ఉత్తమం. వేసవిలో కాటన్ దుస్తులతో పాటు తలగడ ధరించడం మంచిది. కళ్ళజోడు తప్పనిసరిగా వాడాలి. బయటకు వెళ్లే సమయంలో గొడుగు తీసుకెళ్లాలి. శరీర ఉష్ణోగ్రతలు పెరగకుండా ఎక్కువగా లిక్విడ్ తీసుకోవాలి. పండ్ల రసాలతో పాటు మజ్జిగ తీసుకోవడం మంచిది. వడదెబ్బ తగిలితే వెంటనే రోగి శరీరాన్ని చల్ల బరచాలి. ఇందుకోసం రోగిని నీడకు తీసుకెళ్లి తడిబట్టతో శరీరాన్ని తుడిచి సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

# చాపరాలపల్లిలో కుటుంబం కుల (సంఘ) బహిష్కరణ

**ములకలపల్లి, జూన్ 1, ప్రజాజ్యోతి:** ప్రపంచం సాంకేతిక రంగాలలో పరుగులు పెడుతున్న కాలంలో అగ్రవర్ణాలు దళిత గ్రామాలపై పట్టు కోసం వారిని పావులుగా వాడుకుంటున్నారు. వాడల్లో పెద్ద రాయుడు తరహాలో పంచాయితీ లు నిర్వహించి, లేనిపోని కట్టుబాట్లను వారికి అంటకడుతున్నారు. తోడబుట్టినోడ్ని సైతం కడసారి చూడనివ్వకుండా ఓ కుటుంబాన్ని కుల (సంఘ) బహిష్కరణ చేసి, అవమాన పరుస్తూ, వేధింపులకు గురిచేస్తూ పైచాచిక ఆనందం పొందుతున్నారు. ఈ మేరకు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చాపరాల పల్లి ఎస్ సి కాలనీ చెందిన గద్దల నాగరాజు, భార్య బ్లేసిన, అత్త నారాపోగు రాధ, తన ఇద్దరు కుమార్తెలతో కలసి ఎస్ సి కాలనీ లో నివాసముంటున్నాడు. గత రెండు నెలల క్రితం గ్రామంలో బొడ్రాయి వేసేందుకు చందా ఇవ్వాలని గ్రామ కుల పెద్దలు అడిగారు. తమ వద్ద డబ్బులు లేవు, తరవాత ఇస్తాం అని బాధితులు తెలపారు. డబ్బులు ఇవ్వకపోవడం తో ఆ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసినట్లు తీర్మానించారు. కుటుంబం తో ఎవరైనా మాట్లాడితే రూ 500 జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించి నట్లు బాధితులు తెలిపారు. అంతే



కాకుండా మంచినీళ్ళు, కరెంటు సైతం కట్ చేస్తామని అంటూ బెదిరింపులకు దిగుతూ వేధిస్తు న్నారు. గ్రామస్తులను బ్లేసిన అడగడంతో గ్రామస్తులు అందరూ ఆ కుటుంబం పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆ కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. అగ్రవర్ణాల అండదండలతో జరిగిన విషయాన్ని తప్పుదోవ పట్టిస్తూ, ఫిర్యాదులు మార్చి రాయించి, తమపై కేసులు నమోదు చేసినట్లు బాధితులు వాపోతున్నారు. రెండు నెలలుగా గ్రామంలో ఎవరు తమతో మాట్లాడకపోయినా , తీవ్రంగా అవమాన పరుస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తోడబుట్టినోడ్ని కడసారి చూడనివ్వని కుల అహంకారం**

గ్రామంలోనే ఉండే బ్లేసిన మేనమామ మృతి చెందగా అక్కడకు వెళ్లిన తమను అవమానపరుస్తూ కడసారి చూపు కూడా చూడనివ్వ కుండా, బహిష్కరించిన వారు వస్తే తాము కర్మకాండలూ కులాచారం ప్రకారం చేయమంటూ, అక్కడ నుంచి గెంటివేస్తూ దాడి చేసారని బాధితులు తెలిపారు. ఓ అగ్రవర్ణ కులానికి చెందిన వ్యక్తి ప్రోద్బలంతో గ్రామస్తులు తమను కుల బహిష్కరణ చేసి వేధిస్తున్నారని, బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానిక ఎస్సై రాజమౌళిని వివరణ కోరగా తాను ఈ రోజు అందుబాటులో లేనని, హెడ్ కానిస్టేబుల్ ఉన్నారని పిర్యాదు విచారించి కేసు నమోదు చేస్తారని తెలిపారు. గతంలో చేసిన పిర్యాదు గురించి అడగగా విచారించి ఇరువర్గాల పై కేసు నమోదు చేశామని తెలిపారు.

# ఉద్యమకారులను , అమరవీరుల కుటుంబాలను
# కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలి

**ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప... ఉద్యమకారులను గుర్తించడం లేదు....**

**మాజీ విద్యార్థి జేపీసీ కన్వీనర్ దుర్శ్యల సుధాకర్**



*మణుగూరు రూరల్, జూన్ 1, ప్రజాజ్యోతి:* ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడు 1969 తెలంగాణ ఉద్యమంలో, మలిదశ 2009 లోజరిగిన ఉద్యమంలో అనేకమంది విద్యార్థులు ,యువకులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు కొనసాగించారని, ఎందరో విద్యార్థులు యువకులు తెలంగాణ సాధన కోసం అమరులైనారని, తెలంగాణ రాష్ట్రం సాధించి దశాబ్ద కాలమైన నేటికి ఉద్యమకారులను తెలంగాణ అమరవీరులను గుర్తించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, తెలంగాణ ఉద్యమకారుల, అమరవీరుల సాక్షిగా ఏర్పడినటువంటి ప్రభుత్వాలు వారిని ఇప్పటికైనా గుర్తించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ అమలు చేయాలని మణుగూరు మాజీ విద్యార్థి జేఏసీ కన్వీనర్ దుర్గల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ ....ఆనాటి నుండి తెలంగాణ ఉద్యమం అడుగడుగున పోరాటాలకు నాంది పలుకుతూ.... నీళ్లు నిధులు, నియామకాల ... పేరుతో ఉద్యమాలు సాగాయని 610 జీవో అమల్లో జరిగినటువంటి అన్యాయాన్ని పోరాటరూపంగా మలుస్తూ 2001 నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మరల ఉద్యమాలు కొనసాగిస్తూ, 2009 మలిదశ ఉద్యమం ఒక్కసారిగా ఉవ్వెత్తిన ఎగిసి పడింది. విద్యార్థుల ఆత్మ బలిదానాలు (శ్రీకాంతాచారి) మరణంతో తెలంగాణ రాష్ట్రం అట్టుడికి పోయింది. బందులో ధర్నాలు రాస్తారోకోలు, నిర్బంధాలతో తెలంగాణ మారుమోగిపోయింది. ఉస్మానియా కేంద్రంగా విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికి అలమానికంగా నిలిచారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి జేఏసీ ఉవ్వెత్తున ఎగిసిపడడంతో ఉద్యమ ఉధృతమైంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని ఎన్నో ఆశలతో ఆశయాలతో చదువుకున్నటువంటి విద్యార్థులు ,యువకులు ఉద్యమంలో పాల్గొన్నారని, అనేక కేసులో నిర్బంధాలు ఎదుర్కొన్నారని ,లాఠీ దెబ్బలు ,బాష్పవాయి గోళాలకు విద్యార్థులు బలైపోయినారని ఆరోపించారు. ఎందరో త్యాగాల పోరాట ఫలితంగా జూన్ 2 వ2014 న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది .పది సంవత్సరాల (దశాబ్ద కాలం) అయినప్పటికీ కనీసం ప్రభుత్వాలు ఉద్యమ కారులను, ఉద్యమంలో పని చేసినటువంటి వారిని తెలంగాణ ఉద్యమం కోసం పోరాడినటువంటి వారిని గౌరవిస్తామని ,ఉద్యోగ అవకాశాల్లో వారికి అవకాశం కల్పిస్తామని ,పింఛన్లు అందిస్తామని ఎన్నో కల్లబొల్లి మాటలు చెప్పినటువంటి ప్రభుత్వాం పూర్తిగా వారిని విస్మరించారని వారు ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి అమరవీరుల స్మారక స్థూపాన్ని 2010 సంవత్సరంలో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఏర్పాటు చేసుకొని ప్రజాయుద్ధనౌక గద్దర్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ నాయకులతో విద్యార్థి అమరవీరుల స్మారక స్థూపాన్ని అక్టోబర్ 25 వ తేదీ 2010 సంవత్సరం తారీఖున ఆవిష్కరించడం జరిగింది. ప్రొఫెసర్ కోదండరాం ప్రజా యుద్ధనౌక గద్దర్ ను మణుగూరుకు తీసుకురావడమే కాకుండా, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు ,కాకతీయ యూనివర్సిటీ నాయకులను మణుగూరుకు తీసుకొచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాల నిర్మించడమే కాకుండా ,సకల సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ ,లాంటి అనేక కార్యక్రమాలు పొలిటికల్ జిఎస్తో కలిసి అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగించామన్నారు. నిరాహార దీక్షలు రైలు రకాలు వంటావార్పు ఇలా అనేక ఆందోళనలు నిర్వహించామన్నా రు. 10 సంవత్సరాలు దాటిన నేటికీ తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులు నిర్బంధాలు ఎదుర్కొనే ఇబ్బందులు పడుతున్న వారు అనేకమంది ఉన్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసుకొని తెలంగాణ కాంగ్రెస్ పార్టీరాష్ట్రం లో అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ఇళ్లపట్టాలందిస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ,పింఛన్లు అందిస్తామని గౌరవించుకుంటామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మాట నిలుపుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎర్రోళ్ల అనిల్ ,ప్రవీణ్, లు పాల్గొన్నారు.





## మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

*టేకులపల్లి, జూన్ 1, ప్రజాజ్యోతి:* మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మొక్కుబడిగా కొనసాగిందనే చెప్పొచ్చు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నామమాత్రంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో రవీందర్ రావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పూర్తి అయిన తర్వాత సమావేశం ఉంటుందని తెలిపారు. అంతకుముందు ఎంపీటీసీల ఆధ్వర్యంలో నూతన ఎంపీపీని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసిలు, సూపరింటెంట్ శ్రీనివాసరావు, డిటి ముత్తయ్య, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం



*టేకులపల్లి, జూన్ 1, ప్రజాజ్యోతి:* మండలంలోని కోయగూడెం గ్రామంలో గల ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శనివారం కొత్తగూడెం సీడ్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ దుకాణాల విత్తనాలు, ఎరువులు రైతులకు విక్రయించినప్పుడు ఒరిజినల్ రసీదు ఇవ్వాలన్నారు. విత్తన షాపులోని స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్ చెక్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా లూస్ విత్తనాలు అమ్మితే పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో అన్నపూర్ణ పాల్గొన్నారు.

## టేకులపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి



*టేకులపల్లి, జూన్ 1, ప్రజాజ్యోతి:* మండలంలోని గోలియా తండ పరిధిలోని శ్రీ కోదండ రామాలయంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అజయ సాయి చక్రి ఆచార్యులచే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో మాజీ సర్పంచులు బోడ నిరోషా, ఇస్లావత్ రెడ్డి నాయక్, బోడ మండలాల్ నాయక్, ఎంపీటీసీ జాలాది అప్పారావు, పిఏసిఎస్ డైరెక్టర్ గుడిపూడి కృష్ణార్జునరావు, నందిని టేడర్స్ నరసింహారావు, సదానందం, వేణుగోపాల్, వీరు, గుడిపూడి సబిత, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ప్రారంభం : యాకూబ్ పాషా



*కొత్తగూడెం, జూన్ 1, ప్రజాజ్యోతి:* నిర్మల్ జిల్లా బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్శిటీ నాలెడ్జీ టెక్నాలజీస్ లో మొదటి సంవత్సరం ఇంటిగ్రేటెడ్ బీటెక్‌లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ప్రారంభమైనదని జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శనివారం తెలిపారు. ఈ ఏడాది పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ఈ కాలేజీలో కన్వీనర్ కోటాలో 1500, గ్లోబల్ (మేనేజ్ మెంట్ కోటాలో) 150 సీట్లు అందుబాటులో ఉంటాయని, మెరిట్ ఆధారంగా, రిజర్వేషన్లను బట్టి సీట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు 1,50,000, పట్టణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రూ. 2 లక్షల ఆదాయ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు 3 నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికె ట్, పదవ తరగతి మార్కుల జాబితా, ఆదాయ, కుల ధ్రువీ కరణ పత్రం , నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, తీసుకొని ఈ నెల 22లోపు సంబంధిత వెబ్‌సైట్‌లో తమ వివరాలను నామోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్‌సీసీ, స్పోర్ట్స్, సీఏపీ (ఆర్మీ ఉద్యోగస్తుల పిల్లలు) మాత్రం తప్పని సరిగా ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోని దరఖాస్తుపై విద్యార్థి సంతకం చేసి ఈ నెల 29 లోపు, కాలేజ్ కి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించాలని సూచించారు. ఇతర వివరాల కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

## 107 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా



**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు మే నెలకు నిర్దేశించిన 3.22 లక్షల టన్నులకు గాను 3.46 లక్షల టన్నులతో 107 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు వివరాలు వెల్లడించారు. 0.08 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.93 లక్షల టన్నులను రోడ్డు మార్గం ద్వారా, ఆర్సిహెచ్పి ద్వారా 2.38 లక్షల టన్నులతో 3.39 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో 2 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 41.30 లక్షల టన్నులకు గాను 6.75 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 105 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగులను జియం ప్రత్యేకంగా అభినందించారు.

## దళిత విలేకరి తమ్మల్ల రాజేష్ పై జరిగిన భౌతిక దాడిని ఖండిస్తున్నాం...



**భద్రాచలం, జూన్ 1, ప్రజాజ్యోతి:**

భద్రాచల పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో దళిత విలేఖరి తమ్మల రాజేష్ పైన జరిగిన దాడి అమానుషమని ఎం ఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాలరాజా పెరియర్ అన్నారు. వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగితే ప్రభుత్వం, చట్టాలు, పోలీసు యంత్రాం గం కు తెలియ పరచాలి కానీ ఇస్తాను సారంగా భౌతిక దాడి చేయడం, గాయపరచడం , అవమానించడం సరైన పద్ధతి కాదని అన్నారు. దళిత విలేకరి తమ్మల రాజేష్ పై దాడి యావత్ దళిత సమాజాన్ని అవమానించడమే నాని, మీడియా ద్వారా ప్రశ్నిస్తే దాడి చేయడం అంటే మీడియా స్వేచ్ఛను కూడా హరించడమేనని అన్నారు. ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపై భౌతిక దాడులను అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు తీసు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమల్ల రాజేష్ పై దాడి వ్యక్తిగతం కాదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, కావాలనే తమ్మల రాజేష్ పై దాడి చేయించారని అనుమానం ఉందని అన్నారు. తమల్ల రాజేష్ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు లేని పక్షంలో దళిత ప్రజాసంఘాలతో ఉద్యమానికి సిద్ధమని తెలియజేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### తహసీల్దార్ మహమ్మద్ ముజాహిద్



**బూర్గంపాడు, జూన్ 1, ప్రజాజ్యోతి**

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బూర్గంపాడు తాసిల్దార్ మహమ్మద్ ముజాహిద్ అన్నారు. మండలంలోని సారపాక , తాళ్ల గోమ్మూరు పలు ప్రాంతాలను పరిశీలించి అక్రమ రాంపు లను గుర్తించి కందకాలు తీయించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. వారితోపాటు ఆర్ఐ ముత్యం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సంతలో జిల్లా తూనికలు, కొలతల అధికారి తనిఖీలు

**వినియోగదారులు వస్తువు కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి...**

**జిల్లా తూనికలు, కొలతల అధికారి కె. మనోహర్**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 1, ప్రజాజ్యోతి:**

వినియోగదారులు వస్తు కొనుగోలులో జాగ్రత్తలు. పాటించాలని జిల్లా తూనికలు, కొలతల అధికారి కె మనోహర్ తెలిపారు. శనివారం టేకులపల్లి. మాండలంలో జరుగుతున్న వారాంతపు సంతలో కూరగాయలు, మాంసం, పండ్ల దుకాణాల్లో ఆయన తనిఖీలు నిర్వహించి తూకపు బాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు తూకాలలో వినియోగదారులను మోసాలకు గురిచేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏదేని వస్తువు కొనుగోలులో వినియోగదారులు తూకంలో నిశిత పరిశీలన చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన వస్తువు బరువు సక్రమంగా ఉన్నదో లేదో వినియోగదారులు పరిశీలించుకోవాలని తెలిపారు. తూకం తక్కువున్నట్లు గమనిస్తే తక్షణమే వ్యాపారులను ప్రశ్నించాలని ఆయన సూచించారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా ఆయన అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. కూరగాయలు, పండ్ల వ్యాపారులు వినియోగిస్తున్న తూకపు బాట్లను పరిశీలించి ముద్రలు వేయించినట్లు ఆయన పేర్కొన్నారు.

## అంజన ఆనియన్స్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో హనుమాన్ జన్మదినోత్సవం



**బూర్గంపహాడ్, జూన్ 1, ప్రజాజ్యోతి:**

బూర్గంపాడు మండలం సారపాక లో హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా అంజన్న ఆనియన్స్ ట్రేడర్స్ వారి ఆధ్వర్యంలో ఉదయం హనుమాన్ చాలీసా నిర్వహించారు. మధ్యాహ్నం వివిధ ప్రాంతాల నుండి రామ మాల ధరించి వచ్చిన రామ భక్తులకు మరియు గ్రామ ప్రజలకు సారపాక లో సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా అంజనా ఆనియన్స్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని సరోజినీ వృద్ధాశ్రమం నందు, కల్పవృక్ష నరసింహ స్వామి స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు . ఈ సందర్భంగా అంజన ఆనియన్స్ ట్రేడర్స్ వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా భక్తులందరికీ అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రాము



**బూర్గంపహాడ్, జూన్ 1, ప్రజాజ్యోతి**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను కాంగ్రెస్ పార్టీ పెనుపాక నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం లో పలు పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం నిరుద్యోగులు పెరిగిపోవడం వంటి అంశాలపై చర్చించడం దానికి గ్రామాల వారీగా కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నిరుద్యోగ యువత పెడదారి పడకుండా ,సామాజిక నైపుణ్యం వెలికి తీసే విధంగా క్రీడలు క్రమశిక్షణతో కలిగిన విద్య పై దృష్టి సారించి కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి పరచుకుని ఉన్నత స్థాయిలో ఉండే విధంగా యువత నో ప్రోత్సహించే విధంగా చేసుకుంటే బాగుంటుందని రోహిత్ రాజ్ వివరించారు.

## మా గ్రామ ప్రజలు నడవడానికి దారి ఇవ్వండి మహాప్రభో...





**బూర్గంపహాడ్, జూన్ 1, ప్రజాజ్యోతి:**

సుమారు 30 నుంచి 50 కుటుంబాలు నివసిస్తున్న గ్రామంలో రహదారు లేక నానా అవస్థలు పడుతున్నారు .ఏదైనా ఎమర్జెన్సీ వస్తే ఆ వైపు కనీసం ఆటో గాని అంబులెన్స్ కానీ వచ్చే పరిస్థితి లేదని తమకు రోడ్డు శాంక్షన్ అయినా ఆక్రమణ కావడంతో రోడ్డు సాంక్షన్ అయినది కూడా వెనక్కి పోయిందని వెంటనే మాకు దారి ఇప్పించాలని స్థానిక తాసిల్దారు ముజాహిద్ కు స్థానికులువేడుకున్నరు. గత 20 సంవత్సరాలుగా తాళ్లగుమ్మూరు లోని శివారు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు గతంలో 12 అడుగుల రహదారి ఉన్నట్లు ప్రస్తుతం రహదారి ఇరువైపులా ఆక్రమణ జరిగిందని ఆక్రమణ తొలగించి తమకు రహదారి సౌకర్యం కల్పించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు .

# సీఎండీ బలరామ్ కు ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

**మణుగూరు, జూన్ 1, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తరపున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్ శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు. ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం జరిగిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా "పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు -2024ను" బహుకరించడం జరిగిందన్నారు.




అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ (ఎం ఎస్) టి. సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ఎన్ భాస్కర, డీజిఎం(ఐఈ) సిహెచ్ సీతారాంబాబు, ట్రిపుల్ ఐ ఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ లోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని, ఈ స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సి అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# ఇరప పొట్టయ్య మృతికి ఘన నివాళులు



**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి:** ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ రైస్ మిల్ సీనియర్ కార్మికుడు ఇరప పొట్టయ్య అనారోగ్యంతో శనివారం ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలిసి మండలంలోని వేపలగడ్డ మృతిని ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలిలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఇల్లందు మురళి సేటు మిల్లులో అత్యంత నిజాయితీగా పనిచేశారన్నారు. హమాలీ కార్మికుల వేతన ఒప్పందంలో రైస్ మిల్లు యాజమానులతో నిక్కచ్చిగా నిలబడి ఒప్పందం చేసుకునే దాంట్లో ఇటు యూనియన్, యజమానులతో మాట్లాడి అగ్రిమెంట్లు జరిపే వాడన్నారు. పొట్టయ్య మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. పైబజార్ మూట కింది బజారు రెండు మూటలు రెండు రైస్ మిల్లులు హమాలీ పనులు బంద్ చేసి తమతో కలిసి పనిచేసిన పొట్టయ్యను చూసేందుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మురళి సెట్ కొడుకు సునీల్, యూనియన్ జిల్లా నాయకులు పాయం వెంకన్న, ముఠామేస్త్రిలు సదానందం, రామ్మూర్తి, ఐఎన్టియుసి పైబజార్ మేస్త్రిలు వుప్పం సమ్మయ్య, చెట్టి ప్రసాద్, కింది బజార్ మేస్త్రీలు బోళ్ల సీతారాములు, కంబాల బిక్షపతి, మురళి సెట్ మిల్లు మేస్త్రీలు చందర్, అన్నబత్తుల నరేష్, వాగోడ్డు మిల్లు మేస్త్రీలు ఈసాల వెంకన్న, చిన్న లింగయ్యలు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక





**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో నిర్వహించే తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి వారిని శనివారం ఇల్లందు ఏరియా ఎంపిక చేసినట్లు జియం జాన్ ఆనంద్ తెలిపారు. జేకే ఓసి డిప్యూటీ మేనేజర్ ఆరెం వెంకటేశ్వర్లును ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపిక చేసినట్లు వీరిని కొత్తగూడెంలో జరిగే వేడుకల్లో సియం అండ్ యండి ఎన్. బలరాం నాయక్ చేతుల మీదుగా సన్మానం చేయబడునన్నారు. కెటిసి-2లో ఫిట్టర్ గా పని చేస్తున్న మమ్మాద్ సదాత్ హుస్సేన్ ను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసి ఇల్లందు ఏరియా జెకె కాలనీ సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో జరిగే వేడుకలలో సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరు కాగలరని కోరారు.

# ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జీఎం



**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా అధికారులకు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, యూనియన్ నాయకులకు శనివారం ఏరియా జియం తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేడు ఇల్లందులోని జేకే కాలనీ సింగరేణి స్కూల్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు జియం కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఉదయం 9.30 గంటలకు జగదాంబ సెంటర్ తెలంగాణా తల్లి విగ్రహానికి పూలమాల వేసి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ వరకు తెలంగాణా పరుగు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం వేధిక వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం, ప్రొపెసర్ జయశంకర్ చిత్ర పటం, తెలంగాణా తల్లి విగ్రహానికి పూలమాల వేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6.30 గంటల నుండి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ నందు తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాలు వివిధ స్టాల్స్ (తెలంగాణా రుచులు, ఫోటో గ్యాలరి, సేవాసమితి ఉత్పత్తులు) మొదలగునవి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదేవిదంగా వివిధ రకాల కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించబడునని, అధికారులు, సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు.

# కేఓసీ నుండి ఇల్లందు సీఎస్పీకి బొగ్గు రవాణాను కొనసాగించాలి



**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి** కోయగూడెం ఓసి నుంచి ఇల్లెందు సీఎస్పీకి బొగ్గు రవాణాతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే బొగ్గు రవాణాను యధావిధిగా కొనసాగించాలని ఐఎఫ్టియు అనుబంధ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఇల్లందు ఏరియా డిజియం (పర్సనల్) కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా కోల్ ట్రాన్స్పోర్ట్ ఆగిపోవడంతో అందులో పనిచేస్తున్న కార్మికుల కుటుంబాల జీవనం పోషణ భారంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లైన్ బండ్లు నడవలేని పరిస్థితిలో నెలవారి వాయిదాలు కట్టలేక కుటుంబ పోషణ భారంగా మారిపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా బొగ్గు మీదనే ఆధారపడి లైను బండ్లు, టిప్పర్ల డ్రైవర్లు, క్లీనర్లు జీవనం కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో సింగరేణిలో ట్రాన్స్పోర్ట్ లో కొత్త టెండర్ వచ్చిందనే పేరుతో లారీ ఓనర్ల మధ్య వివాదంతో రవాణా ఆగిపోవడంతో కార్మికులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఈ సమస్యను సింగరేణి యాజమాన్యం పరిష్కరించి బొగ్గు రవాణాను యధావిధిగా కొనసాగించాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరావు, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు దుంపల మోహన్ రావు, ఇల్లందు బ్రాంచ్ అధ్యక్షులు పల్లి సుధాకర్, ఎస్సిసిడబ్ల్యూయు రీజియన్ కమిటీ సభ్యులు ఆదెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలి

**ఏజీఎం కు వినతి పత్రాన్ని అందించిన టిబిజికెయస్ నాయకులు నాగెల్లి**

**మణుగూరు రూరల్, జూన్ 1, ప్రజాజ్యోతి:** ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సమిష్టి కృషి ద్వారా సాధిస్తున్న కార్మిక వర్గ శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న యాజమాన్యం అందులో బాగంగా కార్మిక నివాసాలకు అవసరమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తుంది. విద్యుత్ సరఫరాలో ఏ లోపాలు తలెత్తుతున్నాయో కానీ ప్రతి రోజు కార్మిక నివాసాల్లో లో ఓల్టేజ్ సమస్య ఏర్పడుతుంది దానివల్ల కార్మిక వారి కుటుంబ సభ్యుల భాధలు వర్ణనాతీతంగా ఉండడంతో పాటు వారంతా ఆర్థికంగా నష్ట పోతున్నారని లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ ఏరియా టి బి జి కె యస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి, యూనియన్ నాయకులు మణుగూరు ఏరియా ఏ జి యం నర్సిరెడ్డి కి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. బాంబాయి కాలనీ, పీవీ కాలనీ రామాలయం కమ్యూనిటీ హాల్, పోస్ట్ ఆఫీస్, సూపర్ బజార్ సబ్ స్టేషన్ ల కింద ఉన్న కార్మిక నివాసాల్లో విపరీతమైన ఈ లో ఓల్టేజ్ సమస్య ఏర్పడుతుందని తెలిపారు. దానివల్ల కార్మికులు అరు గాలం శ్రమించి కష్టించి పని చేసి వచ్చిన వేతనంతో గృహ అవసరాలకు కొనుగోలు చేసిన విలువైన వస్తువులు టీవీలు, ఫ్రిజ్ లు, ఏ సీ లు, కూలర్లు, ఇతర ఎలక్ట్రికల్ వస్తువులు అన్ని పాడై పోతున్నాయని వారు తెలిపారు.. నైట్ షిఫ్ట్ డ్యూటీ కి వెళ్లి వచ్చిన కార్మికులు నిద్ర లేమితో బాధ పడుతున్నారని తెలిపారు.. ఎప్పుడు లో ఓల్టేజ్ సమస్య వచ్చి పడుతుందేమో అని గృహ వస్తువులను కాపాడుకోవడానికి గృహిణులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావని ప్రతి ఏడు ఓల్టేజ్ సమస్య ఉంటున్నప్పటికీ ఈ యేడు మరింత అధికంగా పెరగడం తో కార్మికులు అనేక



ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.. కాలనీ ఏరియా లో ఓల్టేజ్ సమస్య ఏర్పడకుండా సంబధిత అధికారులు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకునే విధంగా దృష్టి సారించాలని వారు కోరారు.. లో ఓల్టేజ్ సమస్య వల్ల కార్మికులు కష్టార్జితంతో సంపాదించిన విలువైన వస్తువులు మరమ్మతులకు గురైన పాడై పోయిన వాటి కొనుగోలు రసీదు లు, మరమ్మత్తుల బిల్లు లు చూసి ఆ పైకం మొత్తాన్ని కంపెనీ యాజమాన్యమే చెల్లించే విధంగా చూడాలని లేదంటే ప్రతి క్వార్టర్‌కు ఇన్ వార్టర్ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని వారు వినతి పత్రంలో కోరారు.. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి, బంగారి పవన్ కుమార్, ఏర్రాపు. వినయ్ కుమార్, మునిగెల. నాగేశ్వర రావు, శ్రీనివాస్, రమేష్, లీల కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.